


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
మే 1, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# జనాభా లెక్కలతోనే కులగణన

## కేంద్రకేబినేట్ కీలక నిర్ణయం



**సరిహద్దు ఉద్రిక్తతలో**
**పాటు పలు అంశాలపై చర్చ**
**వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్**
**పలు రాష్ట్రాల్లో సర్వే**
**అస్పష్టతగా ఉందని వ్యాఖ్య**
**కులగణనపై తెలంగాణ మాట చెల్లింది**
**కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం**
**కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు**

**న్యూఢిల్లీ:** దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించా యన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర

మిగతా 2లో



# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

**92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత**
**ఫితాల్లో 94.26 శాతంతో బాలికల పైచేయి**
**మహబూబాబాద్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్**
**ఫలితాలు విడుదల చేసిని సిఎం రేవంత్**
**తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్**
**మల్లీ మమ్మెలనే విలన్ అంటావా**
**ఏం చేస్తున్ఆమో..**
**చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది**
**కెసిఆర్ విమర్శలను తిప్పికొట్టిన సిఎం రేవంత్**

**హైదరాబాద్:** తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు-పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్‌సీ బోర్డు ఇచ్చింది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్‌సీ

మిగతా 2లో

## కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

**తమ డిమాండ్‌కు కేంద్రం తొలగ్గింది**
**విపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ:** కులగణన చేపట్టాలన్న తమ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కింపుతో

మిగతా 2లో

## కులగణన నిర్ణయం కాంగ్రెస్‌కు చెంపపెట్టు

**48 ఏళ్ల పాలనలో కులగణను పట్టించుకోని కాంగ్రెస్**
**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి ఈటెల రాజేందర్**



**హైదరాబాద్:** కేంద్రం చేపట్టబోతున్న కులగణన కాంగ్రెస్ రాజకీయాలకు చెప్పుపెట్టులాంటిదని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ ప్రకటన బీసీ, ఎస్సీ,

మిగతా 2లో

## కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

**కాంగ్రెస్ ఏనాడూ నిర్వహించలేక పోయింది**
**కేంద్రమంత్రి బండి సంజయ్**



**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు- కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి

మిగతా 2లో



# మూడు రాష్ట్రాల్లో ప్రధాని రెండ్రోజుల పర్యటన

**ముంబై, కేరళ, ఎపిల్లో బిజీబిజీగా కార్యక్రమాలు**
**ఎపిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. మే 1,2 తేదీల్లో మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రధాని పర్యటించనున్నారు. ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను పీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రుల భాగస్వామ్యంతో గ్లోబల్ మీడియా డైలాగ్ సదస్సు జరుగనుంది. అలాగే కేరళలోని విజింజం అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తిస్థాయి కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. మే 2న ఏపీలో పర్యటించనున్న ప్రధాని మోదీ.. రాజధాని అమరావతిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హైకోర్ట్, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలతో పాటు-న్యాయమూర్తుల నివాస సముదాయాలకు పీఎం శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. రాజధాని ప్రాజెక్టులతో పాటు పెద్ద

మిగతా 2లో

# జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

**అలోక్ జోషి ఛైర్మన్‌గా నియామకం**



**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బోర్డు దేశ భద్రతా వ్యవహారాలపై సలహాలు, సిఫార్సులు అందించే ఉన్నత స్థాయి సంస్థగా పనిచేయనుంది. ఈ బోర్డుకు మాజీ రా చీఫ్ అలోక్ జోషిని ఛైర్మన్‌గా నియమించారు. జాతీయ భద్రతా విషయాల్లో అనుభవం ఉన్న అలోక్ జోషి నాయకత్వంలో ఈ బోర్డు దేశ భద్రతా వ్యూహాలను మరింత బలోపేతం చేయనుంది. ఈ బోర్డులో మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా తమ రంగాల్లో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు. సైనిక సేవల నుంచి రిటైరైన మాజీ వెస్ట్రన్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్,

మిగతా 2లో



# డిగ్రీలు వస్తున్నా.. స్కిల్స్ ఉండడం లేదు

**అందుకే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం**
**న్యాక్ కార్యక్రమలో మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన యువతకు స్కిల్స్ ఉండటం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన చెందారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందు కోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు

మిగతా 2లో

# తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు

**విబజన చట్టం ప్రకారం పెంచాలన్న పిటిషనర్**
**విచారణ చేసి తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు**



**న్యూఢిల్లీ:** తెలుగు రాష్ట్రాలైన ఆంధప్రదేశ్, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ విషయంపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసు రాజకీయ, రాజ్యాంగ దృష్ట్యా రెండు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది. ఆంధప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని సెక్షన్ 26 ప్రకారం, ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ సీట్ల

మిగతా 2లో

# సింధూ జలాలపై పాక్‌కు పరిమిత ఆప్షన్లే..!



**బంకర్‌లో దాక్కున్న ఉగ్రవాది హాఫీద్ సయీద్**
**భారీగా భద్రత కల్పించిన పాక్ ప్రభుత్వం**
**పాకిస్తాన్‌పై 24గంటల్లో భారత్ సైనిక చర్య..**
**కీలక వ్యాఖ్యలు చేసిన పాక్ సమాచార శాఖ మంత్రి..!**
**డిసెంబర్ నుంచే కశ్మీరీయేతరులపై**
**దాడికి హసీం మూసా ప్లాన్..!**
**నిఘా వర్గాల దర్యాప్తులో కీలక సమాచారం..!**

**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాంలో అమాయకులపై ఉగ్రదాడి తర్వాత భారత్ తీవ్రంగా స్పందించింది. పాక్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఈ చర్యలను ఏమాత్రం ఊహించని పాక్ షాక్‌కు గురైంది. 1960లో ఈ ఒప్పందంపై సంతకాలు జరగ్గా.. 1965, 71, 99ల్లో యుద్ధాలు, సైనిక ఘర్షణలు చోటుచేసుకొన్నాయి. అయినా భారత్ ఈ ఒప్పందంలో కొనసాగింది. కానీ తాజా చర్యలతో పాక్‌లో ఆందోళన నెలకొంది. ఈ జలాలను మళ్లించడం లేదా ఆపడం చేస్తే.. దాన్ని యుద్ధానికి కవ్వింపు చర్యగా పరిగణిస్తామంటూ బీరాలు పలుకుతోంది.

**పాక్‌కు పరిమిత ఆప్షన్లు..**

భారత్ నిర్ణయంతో పాకిస్థాన్ ఎదుట ఇప్పుడు ఆప్షన్లు పరిమితంగానే ఉన్నాయి. తాజాగా దీనిపై

మిగతా 2లో

# పదవతరగతి ఫలితాలలో లార్డ్స్ విద్యార్థుల ప్రభంజనం

బాలాపూర్, వార్త మిర్రర్ : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో లార్డ్స్ విద్యార్థుల ప్రభంజనం...పరీక్షలు ఏవైన ఫలితాలలో మేమే నెం.1 అనే విధంగా లార్డ్స్ విద్యార్థులు తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శిస్తూ ప్రభంజనం సృష్టించారు. పదవ తరగతి ఫలితాల్లో ధరణి-581, పూజ-577, హర్షిత-577, కృపాలిని-576, గోపిక-572, వెంకట ప్రణీత్ కుమార్-572-, లాస్య-570, తేజా నాయక్-569, మేఘన-569, మనోజ్ఞ-566, మనోహర్-566, శిల్ప-566, మనోజ్ గౌడ్-566, అర్చన-566, సుష్మ-566, లోకేష్-564, జ్యోష్న-562, వాసవి-561, నిహారిక-560 అనే విద్యార్థులు 560 పైగా మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా నిలిచారు.అదే విధంగా 560 మార్కులకు పైగా దాదాపు 42 మంది విద్యార్థులు సాధించడం జరిగింది. అంతే కాకుండా 34 విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించడం జరిగింది. అలాగే 143మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరియు తల్లితండ్రులను పాఠశాల ఛైర్మెన్ సిద్దాల బీరప్ప , వైస్ ఛైర్మెన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి , డైరెక్టర్ సిద్దాల శ్రీలత , డీన్ సతీష్ కుమార్ గారు, అన్ని బ్రాంచీ ల ప్రిన్సిపాళు ్ల అభినందించడం జరిగింది. అదే విధంగా విద్యార్థుల ఫలితాలకై కృషి చేసినందుకు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందిని కూడా అభినందించం జరిగింది..




# ఘనంగా హయత్‌నగర్ మొబైల్ షాప్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం





హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : కోహెడ గోల్డెన్ రిసార్ట్ లో హయత్ నగర్ మొబైల్ షాప్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.మొబైల్ షాప్ యజమానుల సమస్యలపై, మొబైల్ వ్యాపారంలో లాభ నష్టాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. హయత్ నగర్ మొబైల్ షాప్ నడుపుతున్న ప్రతి ఒక్కరికి ఈ అసోసియేషన్ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు, మొబైల్ షాప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొమ్మ గాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో ఆహారం. మీరు మాదిరిగానే సెల్ ఫోన్ మన జీవితంలో భాగమైపోయిందని, ఈజీ కమ్యూనికేషన్, సులభంగా సమాచారం పొందడం ఎందుకు కారణమని అన్నారు, నేటి సమాజంలో జరుగుతున్న క్రైమ్, పలు నేరాలకు మొబైల్ ఫోన్ ద్వారా పోలీసులకు సమాచారంతో నేరాలు అదుపులో ఉన్నాయని అన్నారు. సామల మనోబ్రమ అఖిల్ చారి మాట్లాడుతూ విద్యార్థులకు, సామాన్య ప్రజలకు మొబైల్ టెక్నాలజీ ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, లాప్ టాప్ లక్షలు పెట్టి కొనలేని నేటి పేద మధ్యతరగతి విద్యార్థులు మొబైల్ ఫోన్ లోనే విద్యకు ఉపయోగపడే సమాచారాన్ని సేకరిస్తున్నారని, మొబైల్ టెక్నాలజీలు అప్లికేషన్లు వేగవంతమై పురోగతి మొబైల్ హెల్త్ ను ఇప్పటికే ఉన్న సేవలలో అనుసంధానానికి కొత్త అవకాశాల పెరుగుదలకు మొబైల్ నెట్వర్కుల కవరేజ్ లో నిరంతరం పెరుగుదల వాటిలో ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా హయత్ నగర్ మొబైల్ షాప్స్ అసోసియేషన్ సమయంలో పాల్గొన్న ప్రెసిడెంట్ కొమ్మ గాని శ్రీనివాస్ గౌడ్, కమిటీ మెంబర్స్ సామల మనో బ్రహ్మ అఖిల్ చారి, బస్సు రోజు వాసుదేవా చారి, గంగాధర్, ప్రవీణ్, శ్రీను, కిరణ్ రెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన తాజ్ పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

## నాడు పరీక్షా సమయంలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించిన-డా,ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్, అనంతరం గ్రామంలోని పదవ తరగతి 17 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, నాడు పరీక్షా సమయంలో భువనగిరికి వెళ్లడానికి రవాణా సౌకర్యం ఇబ్బంది పడుతున్న దృశ్య సమయానికి భువనగిరికి పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవడం ఇబ్బందిని గుర్తించిన స్థానిక బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,10 వ తరగతి విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించారు, అసౌకర్యాన్ని వినియోగించుకున్న తాజ్పూర్ గ్రామ పదవ తరగతి విద్యార్థులు నేడు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అభినందించారు. రాజ్ పూర్, అనంతరం గ్రామాల్లోని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు నాడు పిల్లలకు రవాణా సౌకర్యం కల్పించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ని మరొకసారి గుర్తు చేసుకుంటూ అభినందించారు





# నల్లరాతి శిలల నుంచి జీవం పోసుకున్న అద్భుత కళాఖండం యాదాద్రి క్షేత్రం!

## ఆలయ నిర్మాణంలో పాల్గొన్న కార్మికులకు- కర్షకులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ప్రపంచవ్యాప్తంగా కార్మికుల కృషి మరియు విజయాలను గౌరవించడానికి అంకితం చేయబడిన ఒక ప్రత్యేక రోజు. ఆర్థిక వృద్ధి మరియు సామాజిక పురోగతిని నడిపించడంలో కార్మికులు పోషించే కృషి, అంకితభావం మరియు ముఖ్యమైన పాత్రను గుర్తించే సమయం ఇది. కార్మిక దినోత్సవం కార్మికుల హక్కులు, న్యాయమైన వేతనాలు మరియు సురక్షితమైన పని పరిస్థితుల కోసం వాదించడంలో కార్మిక ఉద్యమం యొక్క చారిత్రాత్మక పోరాటాలు మరియు విజయాలను గుర్తుచేస్తుంది. తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లాలోని, యాదాద్రి ఆలయ నిర్మాణంలో అద్భుత శిల్పకళా సౌందర్యం, తరతరాలపాటు సగర్వంగా తలుచుకునేలా చరిత్రలో సుస్థిరంగా నిలిచిపోయేలా తెలంగాణ ఆధ్యాత్మిక రాజధాని యాదాద్రి ఆలయాన్ని నిర్మించిన కార్మిక సోదరులకు, కర్షకులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

# సింధూ జలాలపై పాక్‌కు పరిమిత ఆప్షన్లే..!

మొదటి పేజీ తరువాయి

ఆ దేశ న్యాయశాఖ మంత్రి అకిల్ మాలిక్ స్పందించారు. న్యాయపోరాటం చేసేందుకు మూడు ఆప్షన్లను పరిశీలిస్తున్నట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థకు వెల్లడించారు. ఈ ఒప్పందం కుదిర్చిన ప్రపంచ బ్యాంకు వద్దకు కూడా వెళ్లే అంశం కూడా దానిలో ఉందని పేర్కొన్నారు. తొలుత భారత్ నిర్ణయాన్ని పర్మినెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ లేదా అంతర్జాతీయ న్యాయస్థానం (హేగ్)లోకి తీసుకెళ్లాలని భావిస్తోంది. దీనికి భారత్ అంతర్జాతీయ ఒప్పందాలకు సంబంధించిన వియన్నా ఒడంబడికను ఉల్లంఘించినట్లు సాకు చెప్పవచ్చు. న్యాయ వ్యూహంపై ఇప్పటికే చర్చలు దాదాపు పూర్తయ్యాయని పాక్ మంత్రి మాలిక్ వెల్లడించారు. త్వరలోనే ఏ కేసులు దాఖలు చేయాలనే దానిపై నిర్ణయానికి వస్తామన్నారు. ఇక మరో ఆప్షన్ కింద.. దౌత్యపరంగా ఈ అంశాన్ని ఐరాస భద్రతా మండలిలో లేవనెత్తే అవకాశం ఉందని మాలిక్ పేర్కొన్నారు. అన్ని బలమైన వేదికల పైకి ఈ అంశాన్ని తీసుకెళ్లే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఒప్పందం ఏకపక్షంగా నిలిపివేయడం ఏమాత్రం కుదరదని మాలిక్ వెల్లడించారు. అ ఒడంబడిక రద్దుకు సంబంధించి ఎటువంటి క్లాజ్ లేదని పేర్కొన్నారు.

**పాక్ ఆప్షన్లు పని చేస్తాయా..?**

అంతర్జాతీయ న్యాయస్థానం ఎదుటకు పాక్ వెళ్లే అవకాశాలు దాదాపుగా లేవు. ఎందుకంటే ఐసీజే పరిధిలోకి వెళ్లాలంటే.. ఆయా దేశాల అంగీకారం తప్పనిసరి. ఇది పూర్తి లేదా పరిమిత అంగీకారం కావచ్చు. ఇందుకు ఆ దేశం తీర్మానం చేయాల్సి ఉంటుంది. అంతర్జాతీయ నియమ నిబంధనల క్రమాన్ని పాటించే భారత్.. ఈ అంశాలకు సంబంధించి ఐసీజే చట్టపరిధికి కట్టుబడి ఉంటామని ఆమోదిస్తూ 27 సెప్టెంబర్ 2019లో డిక్లరేషన్ ఇచ్చింది కానీ, దీనికి 13 మినహాయింపులను తీసుకొంది. ఈమేరకు మన విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఆ డిక్లరేషన్‌పై సంతకం చేశారు. 13 మినహాయింపుల్లోనే ఓ మెలిక ఉంది. కామన్‌వెల్త్ గ్రూపులోని దేశాలతో వివాదాలు ఏర్పడితే మాత్రం.. అవి ఐసీజే పరిధిలోకి రావని నాడు పేర్కొంది. పాకిస్థాన్‌కు కామన్‌వెల్త్‌లో సభ్యత్వం ఉంది. దీంతో ఆ దేశంతో వివాదం ఐసీజే పరిధిలోకి రాదు. ఇస్లామాబాద్ ఆ దిశగా చేసే ప్రయత్నాలు వృథా అవుతాయి. దీనికితోడు సాయుధ ఘర్షణలు, ఆత్మరక్షణ కోసం సమష్టి చర్యలు తీసుకొనే వేళ, దౌర్జన్యాలను అడ్డుకొనేటప్పుడు, తప్పనిసరిగా పూర్తి చేయాల్సిన బాధ్యతలు వంటి పలు అంశాల్లో కూడా ఐసీజే పరిధి చెల్లదని వెల్లడించింది. దీంతో పాక్ అంతర్జాతీయ న్యాయస్థానానికి వెళ్లినా ఒరిగేది ఏమీ ఉండదు.

**ప్రపంచ బ్యాంక్ ఎందుకు జోక్యం చేసుకోదు..**

భారత్-పాక్ మధ్య సింధూ జలాల ఒప్పందాన్ని మధ్యవర్తిగా వ్యవహరించి కుదిర్చిందే ప్రపంచ బ్యాంక్. కానీ, దానికి చట్టబద్ధమైన పాత్ర ఏమీ లేదు. అంతేకానీ ఒప్పందాన్ని అమలుచేసే అధికారం లేదు. ఏమైనా అభిప్రాయభేదాలు వస్తే.. చర్చలకు మాత్రమే ప్రోత్సహించగలదు. తటస్థ నిపుణుల నియామకం, కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఛైర్మన్లను నియమించడం వరకే దాని పాత్ర పరిమితం. లేకపోతే.. వివాద పరిష్కార వ్యవస్థను ప్రపంచ బ్యాంక్ ఏర్పాటుచేసే అవకాశం ఉంది. కానీ, సూచనలు, సిఫార్సులకు భారత్ కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదు.

**బంకర్‌లో దాక్కున్న ఉగ్రవాది హాఫీద్ సయీద్**

భారత మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, లష్కరే తోయిబా చీఫ్, ముంబై దాడుల సూత్రధారి హఫీజ్ సయీద్‌కి పాకిస్తాన్ భారీ ఎత్తున భద్రత కల్పిస్తోంది. తన ఇంట్లోనే ఉన్న బంకర్లో అతను దాక్కున్నాడు. అతనికి ప్రభుత్వం కూడా భారీగా భద్రత కల్పించింది. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడింది లష్కరే ప్రాక్సీ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాదులే అని తేలింది. . పహల్గామ్ దాడి తర్వాత భారత టార్గెట్‌లో ఖచ్చితంగా హఫీజ్ సయీద్ ఉన్నాడని తెలిసి పాకిస్తాన్ ప్రభుత్వం, ఐఎస్ఐ అతడికి హై లెవల్ సెక్యూరిటీని కల్పించినట్లు- తెలుస్తోంది. పాకిస్తాన్ పంజాబ్ రాజధాని లాహోర్‌లోని జన సాంద్రత ఎక్కువగా ఉండే ఒక ఏరియాలో హఫీజ్ సయీద్ నివసిస్తున్నాడు. సాధారణంగా, ఉగ్రవాదులు మారుమూల ప్రాంతాల్లో ఉంటారు. అయితే, హఫీజ్ సయీద్ మాత్రం బిజీ ఏరియాలో నివసిస్తున్నాడు. అతడి నివాసంలో మసీదు, మదర్సా ఉన్నాయి. అతడి కోసం ఒక ప్రైవేట్ పార్కు కూడా ఉన్నట్లు- నిఘా వర్గాలు గుర్తించాయి. పాకిస్తాన్ ప్రభుత్వ భద్రతలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అత్యంత విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. హఫీస్ సయీద్ ఉంటున్న భవనం కింద బంకర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు హఫీజ్ సయీద్ జైలు ఉన్నాడని పాకిస్తాన్ బుకాయిస్తూ వస్తోంది. కానీ, అతను మాత్రం దర్జాగా అతడి నివాసం నుంచే ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు. గత నెలలో, హఫీజ్ సయీద్ సన్నిహితుడు అబూ ఖతల్ హత్య తర్వాత పాకిస్తాన్ హఫీజ్ సయీద్‌కి భద్రతను కట్టు-దిట్టం చేసింది. పహల్గామ్ దాడి నేపథ్యంలో ఈ భద్రతను మరింత పెంచినట్లు- తెలుస్తోంది. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ అతడి నివాసాన్నే సబ్ జైలుగా మార్చింది. సయీద్ బాహ్య ప్రాంతాలకు వెళ్లకుండా ఐఎస్ఐ అతడిని నిరోధిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి.

**పాకిస్తాన్‌పై 24గంటల్లో భారత్ సైనిక చర్య..**

పాకిస్తాన్‌పై భారతదేశం యుద్ధం చేయబోతుందని పాక్ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే 24-36 గంటల్లో పాకిస్తాన్‌పై భారతదేశం దాడి చేస్తుందని.. సైనిక చర్యకు ప్రణాళిక రూపొందించినట్లుగా విశ్వసనీయ సమాచారం ఉందని సమాచార మంత్రి అతుల్లా తరార్ పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం త్రివిధ దళాలతో కీలక సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. సాయుధ దళాల సామర్థ్యంపై ప్రధాని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారత సైన్యం తమపై దాడి చేయబోతుందనే భయాందోళనలకు గురవుతున్నది.

# మొదటి పేజీ తరువాయి

## జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

రియర్ అడ్మిరల్ మాంటీ- ఖన్నా ఈ బోర్డులో సభ్యులుగా నియమితులయ్యారు. వీరి సైనిక నైపుణ్యం, వ్యూహాత్మక దృష్టి బోర్డు నిర్ణయాలకు బలాన్ని చేకూర్చనుంది. అలాగే, ఇండియన్ పోలీస్ సర్వీస్ నుంచి రిటైరైన రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్ కూడా బోర్డు సభ్యులుగా ఎంపికయ్యారు. వీరు దేశీయ భద్రత, లా అండ్ ఆర్డర్ విషయాల్లో తమ అనుభవాన్ని అందించనున్నారు. ఇండియన్ ఫారిన్ సర్వీస్ నుంచి రి-టైరైన బీ వెంకటేష్ వర్మ కూడా ఈ బోర్డులో సభ్యుడిగా ఉంటారు. ఆయన అంతర్జాతీయ వ్యవహారాలపై నైపుణ్యం బోర్డుకు అదనపు సేవలను అందించనున్నారు. అలోక్ జోషి వంటి అనుభవజ్ఞులైన నేత ఛైర్మన్‌గా ఉండటం వల్ల ఈ బోర్డు నిర్ణయాలు బహుముఖ సభ్యుల నైపుణ్యం ఉన్న ఈ బోర్డు విభిన్న దృక్కోణాలతో సమస్యలను పరిశీలించే సామర్థ్యాన్ని కల్గి ఉంటుంది. సైనిక, పోలీస్, విదేశాంగ వ్యవహారాల్లో అనుభవం ఉన్న ఈ సభ్యులు కలిసి దేశ భద్రతా విధానాలను రూపొందించడంలో, అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ బోర్డు ఏర్పాటు-ద్వారా కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతపై తన నిబద్ధతను మరోసారి గుర్తు చేస్తుందని చెప్పవచ్చు.ఈ బోర్డు ఏర్పాటు దేశ భద్రతా వ్యవస్థలో ఒక కీలక నిర్ణయంగా చెప్పవచ్చు. ఎందుకంటే దేశం ఎదుర్కొంటు-న్న సవాళ్లు, అంతర్జాతీయ రాజకీయాలు, సైబర్ భద్రత, ఉగ్రవాద బెదిరింపులు వంటి అంశాలపై ఈ బోర్డు సమగ్ర విశ్లేషణలు, సలహాలు అందించనుంది.

## మూడు రాష్ట్రాల్లో ప్రధాని రెండ్రోజుల పర్యటన

ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు మోదీ. డీఆర్‌డీవో, డీపీఐఐటీ-, ఎన్‌హెచ్ఐ, రైల్వేస్‌కు సంబంధించి రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నాగాయలంకలో దాదాపు రూ.1,500 కోట్లతో నిర్మించే మిసైల్ టెస్ట్ రేంజ్ కు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన వైజాగ్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ- మాల్‌కు శంకుస్థాపన రూ.293 కోట్లతో గుంతకల్ వెస్ట్ నుంచి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజక్టుకు శంకుస్థాపన చేస్తారు. ఇవి కాకుండా... రూ. 3176 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా అమరావతి వేదికగా వర్చ్యువల్ పద్ధతిలో శంకుస్థాపనలు చేస్తారు. అలాగే రూ.3680 కోట్ల విలవైన పలు నేషనల్ హైవే పనులను ప్రారంభించనున్నారు. రూ.254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట - విజయవాడ 3వ లైన్, గుంటూరు గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన బుగ్గనపల్లి, కేయూఎఫ్ పాణ్యం లైన్‌లను ప్రధాని ప్రారంభించనున్నారు. మొత్తం రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ప్రధాని మోదీ చేయనున్నారు. ఎపి పర్యటనకు సంబంధించి భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రధాని రాకకోసం అమరావతి ముస్తాబు అవుతోంది.

## డిగ్రీలు వస్తున్నా...స్కిల్స్ ఉండడం లేదు

చేశామని అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ న్యాక్ లోబుదవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోమటి రెడ్డి ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీ÷-న్ ను, సోలార్ రూఫ్ టాప్, స్పేస్ అకాడమీ డబ్బింగ్ స్టూడియో ను, సి ఎస్ ఆర్ కింద ఐసీఐసీఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన 100 కె వి సోలార్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. సినిమా కోర్సులు నేర్చుకున్న 22 మంది బ్యాచ్ కు ఆయన సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాలలో స్కిల్ యూనివర్సిటీ- శిక్షణ ఇస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కి సీఎం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ళ నిర్మాణంలో మెస్త్రి ట్రైనింగ్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ స్కీమ్ కింద చేపట్టే నిర్మాణాలు వారితోని చేయిస్తున్నామని కోమటిరెడ్డి అన్నారు. సినిమా టెక్నీషియన్ కు న్యాక్ లో శిక్షణ ఇస్తామని ఈ విషయంలో త్వరలో దిల్ రాజు , సినిమా వాళ్ళ తో సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్నారు. నల్గొండ లో స్కిల్ -ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు- చేశామని ప్రతి ఏటా 10 వేల మందికి -ట్రైనింగ్ ఇస్తూ 100 శాతం జాబ్ ప్లేస్ మెంట్ కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. న్యాక్ ఎండి ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరించందన మాట్లాడుతూ స్కిల్ -ట్రైనింగ్ అనేది డిగ్రీ కాదని ఇది ఒక కోర్స్ అనే విషయం గమనించాలని నిత్యం స్కిల్స్ నేర్చుకుంటూ ఉండాలని అన్నారు. గత ఏడాది లో వివిధ కోర్స్ లో 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చామని ఈ సంఖ్య ను రానున్న రోజుల్లో పెంచు తమని హరిచందన అన్నారు. ఇందులో 99 శాతం మందికి పెద్ద కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లా లో న్యాక్ రీజనల్ కేంద్రాలు కూడా ఏర్పాటు- చేశామన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల కు చెందిన వాళ్ళు న్యాక్ లో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాక్ అధికారులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు

సంఖ్యను పెంచాలని చట్టం సూచిస్తుంది. ఈ నిబంధన అమలు చేయాలని కోరుతూ డాక్టర్ కె. పురుషోత్తమ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల, రాజకీయ ప్రాతినిధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సంఖ్యను సమీక్షించి పెంచాల్సి ఉంటుంది. అయితే, గత కొన్నేళ్లుగా ఈ నిబంధన అమలు కాకపోవడంతో ఈ పిటిషన్ దాఖలైంది. డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి తన పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సెక్షన్ 26ను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రానికి, ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ విషయంపై గతంలో కూడా సుప్రీంకోర్టులో చర్చలు జరిగినప్పటికీ, తాజా విచారణ అంశం చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై విస్తృతంగా వాదనలు చేసింది. పిటిషనర్ తరఫున వాదిస్తూ, రెండు రాష్ట్రాల్లో జనాభా వృద్ధి, భౌగోళిక అవసరాల ఆధారంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచడం తప్పనిసరి అని ప్రస్తావించారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ సీట్లు-, తెలంగాణలో 119 సీట్లు- ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచితే, ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మరింత సమర్థవంతంగా ఉంటుందని వాదించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు విన్న ఎన్నికల సంఘం తమ స్థానాన్ని సమర్థించుకుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 ప్రకారం, 2026 తర్వాత జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని వారు వాదించారు. అంతకుముందు సీట్ల పెంపు కోసం రాజ్యాంగ సవరణ అవసరమని, ఇది సంక్లిష్టమైన పక్రియ అని పేర్కొన్నారు.

# విశ్వవిద్యాలయాల్లో పనిచేసే పార్ట్ టైం అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేయాలి ఎంపీ ఈటల.. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య





**సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 30** ...తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు అందరినీ రెగ్యులరైజ్ చేయాలని అటువంటి ప్రధాన డిమాండ్ తో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి ఆరుట్ల జానకి రెడ్డి ఆహ్వానం పలకగా, డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.

...భారీ ర్యాలీ...

డప్పుల మోతతో బోనాల తొలి ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుంచి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరము జరిగిన మహాధర్నా కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్ రాజ్యసభ సభ్యులు , జాతీయ బీసీ సంఘాల అధ్యక్షులు,ఆర్ కృష్ణయ్య గారు, సిపిఐఎ%శీ% పార్టీ మెంబర్ సెక్రెటరీ, మహమ్మద్ అబ్బాస్, ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు ఎమ్.శ్రీనివాస్, ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు పి. మహేష్, ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి.మహేందర్ వక్తలుగా విచ్చేశారు. పార్ట్ టైం అధ్యాపకుల పక్షాన ప్రత్యక్ష ఉద్యమంలో నేను ఉంటా.....ఎం.పి ఈటల రాజేందర్అధ్యాపకుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొంటానని, ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. మీ సమస్యను ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటున్నానని చెప్పారు. బీసీ సంఘాల జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పార్ట్ టైం అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసేంతవరకు ఉద్యమాన్ని కంటిన్యూ చేయాలని ఆ ఉద్యమంలో విభిన్నమైనటువంటి పందాల్లో ఉద్యమం చేసి మీరు సమస్యను సాధించుకునేటటువంటి ధైర్యాన్ని నేను ఇస్తున్నానని మీ వెంటే నేను ఉంటానని ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు.సిపిఎం మెంబర్ సెక్రటరీ, మహమ్మద్ అబ్బాస్ మాట్లాడుతూ... పార్ట్ టైం అధ్యాపకులది న్యాయమైనటువంటి డిమాండ్ ఈ న్యాయమైనటువంటి డిమాండ్ ను పరిష్కరించడానికి సిపిఎం పార్టీ గత చాలా రోజులుగా పార్ట్ టైం అధ్యాపకుల పక్షాన పోరాటం చేస్తూ ఉంది ఈ పోరాటాన్ని మేము కంటిన్యూ చేసి ఈ సమస్యను పరిష్కరించేంతవరకు సిపిఎం పార్టీ పార్ట్ టైం అధ్యాపకులతో అనుక్షణం ఉంటుందని ప్రత్యక్షర ఉద్యమాల్లో పాల్గొంటామని పేర్కొన్నారు.ఆరునెల జీతాలు అర్ధాకళి బతుకుల సమస్యకు శాశ్వత పరిష్కారం ప్రకటించాలని భక్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం , వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయం, తెలంగాణ విశ్వవిద్యాలయం, శాతవాహన విశ్వవిద్యాలయం, పాలమూరు విశ్వవిద్యాలయం, కార్యవర్గ ప్రతినిధులు అధ్యక్షులు ఉపాధ్యక్షులు మరియు పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రత్యక్షంగా పాల్గొన్నటువంటి నల్లిగంటి శరత్, జూలు నాగేశ్వర్ కి, ఎస్వీ రత్నం, ఆర్ వరలక్ష్మి, డాక్టర్ తిరువనగిరి శేషు ,డాక్టర్ రాంబాబు ,డాక్టర్ నాగేశ్వర్, డాక్టర్ యుగేందర్, డాక్టర్ సుందర్, డి ప్రసన్న, ఇంద్రకరణ్ రెడ్డి, డాక్టర్ శ్రావ్య, డాక్టర్ ఇందిరా, డాక్టర్ సుందర్, డాక్టర్ పరశురాం, దుబ్బా రంజిత్, డాక్టర్ శంకర్, డాక్టర్ నర్మదా ,డాక్టర్ నాగమణి, డాక్టర్ కవిత, డాక్టర్ తిరుపతమ్మ, సాగరిక, డాక్టర్ వనిత, డాక్టర్ చీకట్లో శ్రీనివాస్, డాక్టర్ రామస్వామి డాక్టర్ వీరు యాదవ్, డాక్టర్ రమేష్, డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ కరుణాకర్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ జీవన్, డాక్టర్ నరేందర్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు మే నెలంతా సెలవు ప్రకటించిన డైరెక్టర్ కాంతి వెస్లీ

**మిర్యాలగూడ ,ఏప్రిల్ 30:-( వార్త మిర్రర్)** వేసవిలో అంగన్వాడి కేంద్రాలకు మే నెలంతా ఉంటుందని ఐసిడిఎస్ శాఖ డైరెక్టర్ కాంతివెస్లీ ప్రకటించారు. హైదరాబాద్ ఐసిడిఎస్ డైరెక్టర్ ఆఫీసులో డైరెక్టర్ కాంతివేస్లీ సంబంధిత అధికారులు, అంగన్వాడీ యూనియన్లతో సంయుక్త సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశానికి సిఐటియు యూనియన్ నుండి రాష్ట్ర అధ్యక్షులు కే.సునీత, ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు కే.సమ్మక్క పాల్గొన్నారు. సమావేశంలో డైరెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు మే నెలంతా సెలవులు ఇస్తున్నామని తెలిపారు. ఇతర సేవలు అందించటం కోసం అంగన్వాడి ఉద్యోగులందరూ కృషి చేయాలని అన్నారు. నిర్ణయం వెలువడిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియు యూనియన్ నాయకులు తరఫున కృతజ్ఞతలు తెలిపారు.సిఐటియు ఆధ్వర్యంలో మే నెలంతా సెలవులు ఇవ్వాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించామని అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర నాయకులు అన్నారు. మార్చ్ 4న ప్రజావాణి ముట్టడి



చేశామన్నారు. మార్చి 17, 18న 48 గంటల ధర్నా నిర్వహించామన్నారు. ఏప్రిల్ 24న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ ఆఫీస్ ల ముందు ధర్నాలు నిర్వహించామన్నారు. ఏప్రిల్ 29న ములుగు జిల్లాలో మంత్రి క్యాంపు ఆఫీసు ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామన్నారు. ధర్నా ఫలితంగానే రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ మీటింగ్ నిర్వహించి మే నెలంతా సెలవులు ఇస్తూ నిర్ణయం చేయాల్సి వచ్చిందన్నారు. సిఐటియు పోరాట ఫలితమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐసిడిఎస్ 50 సంవత్సరాల చరిత్రలో ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో మే నెలంతా సెలవులు నిర్ణయం చేసినందుకు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు.

# కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం





**సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 30...** రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలోని కాంట్రాక్టు అధ్యాపకులు గత 24 రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన చేస్తూ గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తూ ఉన్నారు.నిన్న, మొన్న ప్రభుత్వంలోని పెద్దలు అధికారులతో జరిగిన సంప్రదింపులు, సీఎం ను కలిసిన తర్వాత సీఎం హామీ, ప్రభుత్వసలహా దారుడు కేశవరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి దీక్ష శిబిరానికి వచ్చి రాష్ట్ర ప్రభుత్వం మీ డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తోంది. త్వరలోనే మీ సమస్య పరిష్కరించబడుతుంది. కాబట్టి మీ నిరవేధిక సమ్మెని ఆపివేయండి. ప్రభుత్వ ప్రతినిధిగా నేను హామీ ఇస్తున్నాను అని తెలియజేశారు.ఉద్యమాన్ని మరియు నిరవధిక సమ్మెను తాత్కాలికంగా ఆపివేస్తున్నట్టు, కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటి కమిటీ తెలియజేసింది.తమ నిరవధిక సమ్మె కాలంలో తమ కష్టాలను తమ డిమాండ్లను అర్థం చేసుకొని సహకరించిన రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలకు, అధికారులకు, యూనివర్సిటీలలోని అధికారులకు, పెద్దలకు, మీడియా వారికి, పత్రిక ప్రతినిధులకు, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ పరుశరామ్,డాక్టర్ ఉపేందర్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ తాళపల్లి వెంకటేష్, డాక్టర్ ఓ. కృష్ణయ్య, డాక్టర్ చెన్న గౌడ్, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ కవిత, డాక్టర్ వినీతపాండే, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 30 :( వార్త మిర్రర్ ):** మునుగోడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం అభివృద్ధి పదార్థ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, బాలు నాయక్, రాచకొండ రమేష్ బాబు , ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్, మారగోని శంకర్ గౌడ్, శంకర్ నాయక్,జిల్లా నాయకులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## వలిగొండ గాలయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ -స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి** :సంస్థాన్ నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ తండ్రి కీ.శే వలిగొండ గాలయ్య స్వర్గస్తులైనారు. వారి మరణ వార్త విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, వారి గ్రామానికి వెళ్లి వారి నివాసంలో మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు, కుటుంబ పెద్ద కోల్పోవడం బాధాకరమని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ , స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తీ సురేష్ గౌడ్,రాచకొండ రవి,కొండ గిరి,పాశం కృష్ణ,తెలంగాణ బిక్షం, రాచకొండ గిరి,శికిలమెట్ల ప్రభాకర్, ఏరోళ్ల లింగస్వామి,పేరా రమేష్,తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నూతన అధికార క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్

**సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 30:( వార్త మిర్రర్) :** మునుగోడు నియోజకవర్గంలోని మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసన సభ్యుల వసతి గృహము మరియ అధికార క్యాంపు నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ పాల్గొని ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే క్యాబినెట్ విస్తరణలో భాగంగా మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావడం ఖాయం అని ఆయన అన్నారు.రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే ఉమ్మడి నల్గొండ జిల్లా మొత్తం అభివృద్ధి చెంది సస్యశ్యామలం అవుతుంది అని రాజగోపాల్ రెడ్డి పేద ప్రజలకు అండగా నిలపడి పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపే ప్రజా నాయకుడు అని మునుగోడు నియోజకవర్గంలో ఎంతో మంది తల్లి తండ్రులు కోల్పోయిన చిన్నారులకు తన సొంత నిధులతో ఇల్లులు నిర్మించి వారికి అండగా నిలబడిన నాయకుడు రాజగోపాల్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 11 నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప రాజకీయ నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. కావున రాజగోపాల్ రెడ్డికి త్వరలో ఏర్పాటు చేసే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని పత్రిక ప్రకటన ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన అభ్యుదయ వాది కస్తూరి ప్రభాకర్ వీడుకోలు సన్మాన సభ

### గోరేటి వెంకన్న, పాట వక్తల మాటలతో సదస్సు

మిర్యాలగూడ ఏప్రిల్ 30:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ జడ్పిహెచ్ఎస్ బకాల్వాడ ఉపాధ్యాయుడిగా విరమణ పొందుతున్న కస్తూరి ప్రభాకర్ వీడ్కోలు సన్మాన సభ మే ఒకటిన స్థానిక కళాభారతి ఆడిటోరియంలో గోరేటి వెంకన్న పాట మాటల సభగా నిర్వహిస్తున్నామని మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు తెలిపారు. మే ఒకటి సాయంత్రం 5 గంటల నుంచి సాగే కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, వేముల వీరేశం, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, కె. శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, ప్రొఫెసర్ హరగోపాల్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, దేశపతి శ్రీనివాస్, శ్రీపాల్ రెడ్డి, మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సూర్య ధనుంజయ, డిఇఓ బిక్షపతి, సమూహ స్కై బాబా, డాక్టర్ సుంకిరెడ్డి, సబ్ కలెక్టర్ ఏం. నారాయణ్ అమిత్, సిడి. రవికుమార్, డాక్టర్ జె.రాజు లు పాల్గొంటారని తెలిపారు. ప్రభాకర చలనం విద్యార్థి, మిత్రుల, ఆత్మీయ స్పందనల సంచికను మీడియా అకాడెమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆవిష్కరిస్తారు. ఇలా సాగే విద్యా సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు.





## తార్నాక లో లాంఛనంగా మై హెల్త్ హాస్పిటల్ ప్రారంభం

### ....... మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, కాలేరు వెంకటేష్, ముఠాగోపాల్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి హాజరు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 30... తార్నాకాలో మై హెల్త్ హాస్పిటల్ రెండవ శాఖను బుధవారం డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కలేరు వెంకటేష్, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోతే శోభన్ రెడ్డి తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో మై హెల్త్ హాస్పిటల్ ప్రత్యేక పాత్ర పోషిస్తుందని అభినందించారు. తార్నాకా ప్రాంత ప్రజలకు అధునాతన వైద్యసదుపాయాలను అందించడం ద్వారా ప్రజారోగ్యాన్ని పెంపొందించడంలో హాస్పిటల్ విశేష కృషి చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ పునీత్, డాక్టర్ జయంత్ రెడ్డి, డాక్టర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఎండలతో అప్రమత్తంగా ఉండాలి- స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి :రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగవద్దని అన్నారు. అత్యవసర పరిస్థితితో తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల మధ్య ఎట్టి పరిస్థితులలో ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. ఎండలలో పనిచేయవద్దని అన్నారు.చెప్పులు లేకుండా బయట నడవ వద్దన్నారు. చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతీ రోజు సరిపడా నీరు తీసుకోవాలని అన్నారు. వదులుగా ఉన్న దుస్తులను ధరించాలని, బయటికి వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీని ధరించాలని అన్నారు. ద్వి చక్రవాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదన్నారు. సూర్యుడి కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో పనిచేసే కార్మికులు తరచూ నీటీతో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని, వడదెబ్బ నుంచి శరీరాన్ని కాపాడు కోవచ్చని అన్నారు. చర్మంపై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం వంటి మార్పులను గమనించాలన్నారు. అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించాలని, లేదా 108కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని అన్నారు. జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.



## 10 వ తరగతి పరీక్ష ఫలితాలలో 590 మార్కులు సాధించిన భాష్యం పాఠశాల విద్యార్థులు

ఎల్బీనగర్,30 ఏప్రిల్ : వనస్థలిపురం భాష్యం పాఠశాల విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అభిజ్ఞ కుంభం విద్యార్థిని 590 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. 20 కి పైగా విద్యార్థులు 580 పైగా మార్కులు సాధించగా 49 మంది విద్యార్థులు 570 పైగా మార్కులు సాధించారు. 94 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించి 99.90% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మరోసారి తమ సత్తా చాటారని భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ సుజాత తెలిపారు. అత్యధిక మార్కులు సాధించి హైదరాబాద్ నగరంలోని 524 సగటు మార్కుల తో ప్రథమ స్థానంలో నిలిచారని చెప్పారు. చక్కటి ప్రతిభను కనబరిచిన భాష్యం విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు భాష్యం చైర్మన్ భాష్యం రామకృష్ణ, సీఈఓ చైతన్య, జె డి ఓ అంకంరావు, ప్రిన్సిపాల్ సుజాత, చాంప్స్ ప్రిన్సిపల్ హేమ లు అభినందనలు తెలిపారు.

# భూ భారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం

### ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి కార్యాలయం ఏర్పాటుకు చర్యలు

### మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూ దార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 30: జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని పద్మశాలి కళ్యాణ ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. రాయికల్ మండలం లోని పద్మశాలి కళ్యాణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ, తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు. చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల.ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశ పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన సన్న ధాన్యం కు నేడు యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి పి.మధుసూదన్, రాయికల్ తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం, ఎంపీడీవో చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఏ.ఎం.సి మార్కెట్ చైర్మన్, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యువ న్యాయవాది






### కుటుంబానికి భరోసాగా మిత్రులు, శ్రేయోభిలాషులచే 50000/- రూపాయల ఆర్థిక సహాయం::::::::::


### యువ న్యాయవాదిని అభినందించిన గ్రామస్తులు::::

దేవరకొండ ఏప్రిల్ 30 వార్త మిర్రర్ : సమాజంలో ప్రజల పక్షాన న్యాయం కోసం పోరాడుతూ వారికి ఉన్న కొద్ది సమయంలో సామాజిక బాధ్యతతో యువ న్యాయవాది నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైనది. దేవరకొండ మండలం కాచారం గ్రామానికి చెందిన గుర్జుగల్ల అమృత్ తీవ్ర కడుపునొప్పితో ఈ నెల 24వ తేదీన మరణించారు. వారి మరణాంతరం భార్య ప్రేమ లత నలుగురు పిల్లలు ఒంటరిగా అనాథలుగా మిగలడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న యువ న్యాయవాది జున్నిద్దయ్య తన వంతు సహాయంగా 5000/- రూపాయలను ఆర్థిక సహాయంగా వారికి అందజేశారు. అంతటితో రాకుండా ఆ నిరుపేద కుటుంబానికి మరింత ఆర్థిక సహాయాన్ని అందజేయాలన్న దృఢ సంకల్పంతో వారి మిత్రులకు శ్రేయోభిలాషులకు విషయాన్ని తెలియపరచగా స్పందించిన వారి మిత్రబృందం శ్రేయోభిలాషులు సీనియర్ న్యాయవాది ఎండి షౌకత్ అలీ మాజీ ఎంపీపీ మర్రిగూడ అనంత రాజు గౌడ్జాల నరసింహారెడ్డి బి.వి.రవి వారి మిత్రబృందం 50000/- రూపాయలను ఆ నిరుపేద కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా విషయం తెలుసుకున్న మానవ హక్కుల విభాగం వారు ఆ కుటుంబానికి నిత్యవసర సరకులతో పాటు నగదును కూడా వారికి ఆ సంస్థ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎస్.డి.గౌస్ పాషా వారి బృందం అందజేశారు. ఈ సందర్భంగా మానవ హక్కుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గౌస్ పాషా మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని ఇలాంటి నిరుపేద కుటుంబానికి సహాయం చేయడంలో ప్రజలు ముందుండాలని ఆ కుటుంబానికి ఆర్థికపరమైన సహాయాన్ని అందజేస్తూ వారికి మానసిక సంతృప్తి కలిగించే విధంగా భరోసానివ్వాలని ఆయన అన్నారు.అదేవిధంగా సీనియర్ న్యాయవాది షౌకత్ అలీ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని వారికి ప్రభుత్వ పరమైన ఆధార్ కార్డు రేషన్ కార్డు వచ్చే విధంగా కోర్టు ద్వారా సహాయం చేయిస్తారని వారు హామీ ఇచ్చారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి, అదేవిధంగా మానవతా హృదయంతో మిత్రులతో శ్రేయోభిలాషులచే ఆర్థిక పరమైన భరోసాని కల్పించినందుకు యువ న్యాయవాది జున్నిదేయను ఆ గ్రామవాసులు పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మానవ హక్కుల సంఘం టీమ్ మెంబర్స్ ముశిని అంజన్ అల్తాఫ్ బండి నరేష్ గార్లపాటి శ్రీను అరుణ్ పిల్లి మల్లేష్ నాగిళ్ల శ్రీను రాఘవేందర్ బుచ్చయ్య రమేష్ జనార్దన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థులు ప్రభంజనం...







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 30:పదో తరగతి పరీక్ష ఫలితాలలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని ట్రినిటీ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.నూరు శాతం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఉజ్జయిని మంజుల ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కే వీ బీ కృష్ణారావు, చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి శాలువలతో సత్కారం చేయడం జరిగింది.పాఠశాల నుండి పదవ తరగతి విద్యార్థులు 109 మంది పరీక్షలు రాయగా 109 మంది కి 109 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి నూరు శాతం ఫలితాలు సాధించారు.చౌటుప్పల్ టౌన్ లోని ట్రినిటీ పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించి చౌటుప్పల్ టౌన్ లో అగ్రగామిగా నిలబడింది. చౌటుప్పల్ మండలం లోనే అత్యధిక మార్కులు 576,575,573, గా చరిత్ర సృష్టించిన ట్రినిటీ విద్యా సంస్థ..

## నెల్లూరు జిల్లాలో కారు బీభత్సం

నెల్లూరు: నెల్లూరు జిల్లా కోవూరు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు బీభత్సం సృష్టించిన ఘటనలో ఆరుగురు మృతి చెందారు. పోతిరెడ్డిపాలెం వద్ద ఓ ఇంట్లోకి కారు దూసుకెళ్లడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ముంబయి జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్‌బంకు వద్దకు రాగానే అదుపుతప్పిన కారు ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ ఇంట్లో నివసిస్తున్న వెంకట రమణయ్య (50) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు వైద్య విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. తరవాత వారు చికిత్స పొందుతూ మృతి చెందారు. వీరంతా నారాయణ వైద్యకళాశాల విద్యార్థులని తెలిసిది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. బుచ్చిరెడ్డి పాలెంలో తమ స్నేహితుడి సోదరి నిశ్చితార్థానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. దీంతో స్థానికులు పోలీసులు, 108 వాహనానికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను నెల్లూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. నెల్లూరులో చికిత్స పొందుతూ ఐదుగురు వైద్య విద్యార్థులు సైతం ప్రాణాలు కోల్పోయారు. మృతులను అభిషేక్ రాజ్ (అనంతపురం జిల్లా), జీవన్ చంద్రారెడ్డి (నెల్లూరు), యజ్ఞేశ్ (ప్రకాశం), నరేష్ నాయక్ (అనంతపురం), అభిశశి పురుషోత్తం( తిరుపతి), మరో విద్యార్థి నవనీత్ శంకర్ (కడ) ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

# దేశవ్యాప్త కులగణనకు కేంద్రం సానుకూలతను స్వాగతిస్తున్నాం.





## దేశవ్యాప్త కులగణనతో భవిష్యత్తులో మారనున్న రాజకీయ పరిణామములు..

## దాసు సురేశ్ బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు....

దేశవ్యాప్త కులగణనకు అంగీకరించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. 2019 నుండి అటు ఢిల్లీలో, ఇటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు , పట్టణాలు ,గల్లీ గల్లీకి బీసీ రాజ్యాధికార ఉద్యమాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన దరిమిలా సామాజిక న్యాయ సాధనకై దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీల విధానాల్లో గణనీయమైన ఒత్తిడి తేగలిగామన్నారు. ఇటీవల భారత ప్రధాని మోడీని కలిసిన సమయం సైతం, దేశంలో కుల గణన మరియు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు,మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోట వంటి అంశాలు మాత్రమే ప్రస్తావించామని అందుకు ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించిన విషయాన్ని ఈ సందర్భంగా దాసు సురేశ్ గుర్తుచేశారు. నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం, భవిష్యత్తు తరాల తలరాతను మార్చ నుందని, దేశ జన కుల గణనతో సుప్రీంకోర్టు సూచించిన 50% రిజర్వేషన్ల పరిధిని సంపూర్ణంగా ఎత్తేసే అవకాశం ఉందని దాసు సురేశ్ పేర్కొన్నారు. గడిచిన దశాబ్ద కాలం నుండి తాము నిర్వహించిన అనేక క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా ప్రభావితమైన బీసీల మద్దతు, బీసీలకు రాజ్యాధికార ఆవశ్యకతపై పెరిగిన చైతన్యంతో ప్రధాన పార్టీలపై ఒత్తిడిని తీవ్రతరం చేసి ,రాజకీయ అనివార్యత సృష్టించి ఇటీవల రాష్ట్రంలో, నేడు కేంద్రంలో కులగనన సాధ్యమయ్యే విధంగా కృషి సల్పామన్నారు.. నిర్ణీత సమయంలో జాతీయ వ్యాప్త కుల గణన సంపూర్ణంగా పూర్తి చేయాలని, తేలిన లెక్కల ప్రకారం అవకాశాలను అన్ని వర్గాలకు విస్తృతపరచాలని కోరారు. దేశ వ్యాప్త కులగణనకు కేంద్ర ప్రభుత్వ సానుకూలత తొలిమెట్టు అనీ ,బీసీల నైతిక మద్దతుతో త్వరలోనే అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేస్తామని తెలిపారు.

## టెన్త్ ఫలితాల్లో విద్యామందిర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 30....** రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి బుధవారం విడుదల చేసిన టెన్త్ ఫలితాల్లో శాంతినగర్ లోని విద్యామందిర్ స్కూల్ వంద శాతం ఉత్తీర్ణత సాధించింది.ఇందులో కలసి హారిక 544 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ శ్రేణీలో, అమీనా బేగం, తబస్సుమ్ బేగంలు 522, మంద ఉషాశ్రీ 511, మహ్మద్ బషీరుద్దీన్ 498, చరణ్ కుమార్ 506, ఫాతిమా 490 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.వంద శాతం ఉత్తీర్ణత సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.1976లో డా. కె సాలమన్ దూర దృష్టితో విద్యామందిర్ స్కూల్ ప్రారంభి .ంచబడి దాదాపు 50 ఏళ్ల కాలం పూర్తి చేసుకుంటుందన్నారు. ఆయనను స్మరించు కుంటూ గర్వంగా స్వర్ణోత్సవాలను జరుపుకుంటుందన్నారు. గత యాభై ఏళ్లుగా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూందన్నారు. గత ఐదు దశాబ్దాలుగా పాఠశాల అత్యుత్తమ ఫలితాలను సాదిస్తూ సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుందన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ, సాంస్కృతికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దుతున్నామని వివరించారు.

## కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం .

### బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్



**సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 30 :( వార్త మిర్రర్) :** గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ధన్యవాదాలు కేంద్రం ప్రభుత్వం జనగణన పాటు కులగణన కూడా చేయడం హర్షించదగ్గ విషయం అని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమళ్ళకార్తీక్ గౌడ్ అన్నారు. ఆయన మీడియా తో మాట్లాడుతూ ఫలించిన బీసీల పోరాటం ఇప్పటికైనా గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు. బీసీ సంక్షేమ సంఘంజాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని పెద్ద ఎత్తున ఎప్రిల్ 2 న ఢిల్లీలో చేసిన బీసీలు ధర్నా చేయడం జరిగింది. దీని తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇటీవలే కుల గణన ఆధారంగా బీసీ లకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసింది. అలాగే బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కూడా సమగ్ర కులగణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం పై మరింత వత్తిడి పెరగడంతో కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్లో జనగణలో కులగనన చేస్తామని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ఇప్పటికైన సామజిక రిజర్వేషన్ల పై విధించిన 50% పరిమితిని ఎత్తివేసి, తెలంగాణలో 42%, బీహార్ లో 65% రిజర్వేషన్లకు కేంద్రం ఆమొందించాలి. దేశవ్యాప్తంగా కులగణన మొదలు పెట్టి, బీసీ రిజర్వేషన్లు జనాభా ధమాషా ప్రకారం పెంచే వరకు దేశ వ్యాప్తంగా బీసీల పోరాటాన్ని ఆపేదిలేదు అని అన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ భువనగిరి మండల టాపర్ గా పేదింటి రజక బిడ్డ- జూపల్లి తరుణి



**భువనగిరి, ఏప్రిల్ 30( వార్త మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువన గిరి మండలం బస్వాపురం జడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగాం గ్రామానికి చెందిన రజక పెదింటి బిడ్డ జూపల్లి తరుణి భువనగిరి మండలం లో ఫస్ట్ ర్యాంకు సాధించింది. విద్యార్థి జూపల్లి తరు ణి ఫస్ట్ ర్యాంకు రావడంతో స్కూల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తరుణి అభినందించారు.

## పాక్ ఆక్రమి కాశ్మీర్ స్వాధీనమే సమస్యకు పరిష్కారం

న్యూఢిల్లీ,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): పాక్ ఆక్రమిత కాశ్మీర్ను స్వాధీనం చేసకోవడమే కాశ్మీర్ సమస్యకు పరిష్కారమని భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పీఓకే ఎప్పటికీ భారత్దే అని మేఘనాథ్ దేశాయ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడిని దేశ ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే.

# పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన రవీంద్ర భారతి హై స్కూల్ విద్యార్థులు






**దేవరకొండ ఏప్రిల్ 30 వార్త మిర్రర్:**దేవరకొండ పట్టణంలోని రవీంద్ర భారతి హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎల్.లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నాడు విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో పాఠశాలలోని విద్యార్థులు ఏం.సందీప్ 545/600, వి.స్పందన 529/600 మెరుగైన ఫలితాలు సాధించినట్లు వారితోపాటు 500 కు మార్కులకు పైగా పదిమంది విద్యార్థులు ఫలితాలు సాధించినట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల పాఠశాల యజమాన్యం అధ్యాపక బృందం పాఠశాల ఎదుట టపాసులు కాల్చుతూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ లక్ష్మీ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు మెరుగైన పాలు తాలు సాధించడంలో ఉపాధ్యాయుల బృందం కీలక పాత్ర పోషించారని ఆమె తెలిపారు. విద్యార్థులు రాబోవు రోజులలో వారి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు మానసిక స్థైర్యాన్ని ఇచ్చారని వారికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. వారితో పాటు చైర్మన్ ఎల్.సత్యనారాయణ రెడ్డి హెడ్మాస్టర్ కె వెంకట్ రెడ్డి అధ్యాపక బృందం విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హవా

### పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 98% ఫలితాలు

### విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి వంటేపాక రఘు

**నేరేడు గొమ్ము ఏప్రిల్ 30 వార్త మిర్రర్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నేరేడు గోమ్ము మండలంలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని మండల విద్యాధికారి వంటేపాక రఘు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనీ 175 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 171 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని 98% శాతం ఉత్తీర్ణత నమోదయిందని మండల విద్యాధికారి రఘు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థి గొడుగు ప్రణవి 494/600 మార్కులు సాధించిందని వారితోపాటు ఆయా పాఠశాల విద్యార్థులు 450 మార్కులకు పైగా మంచి ఫలితాలుసాధించినట్లు ఆయన తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన వసతులను సద్వినియోగం చేసుకొని పేద మధ్యతరగతి విద్యార్థులు అధిక మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరును తీసుకొచ్చారని ఆయన తెలిపారు. పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ వారు రాబోవు రోజులలో మరింత ఉన్నత స్థాయి ఫలితాలను సాధించాలని విద్యార్థుల ఫలితాల్లో కృషిచేసిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.






## 10 తరగతి పరీక్షా ఫలితాలలో నాగార్జున విద్యా సంస్థల విద్యార్థుల ప్రభంజనం

**ఎల్బీనగర్,30 ఏప్రిల్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలు నాగార్జున విద్యాసంస్థల విద్యార్థులు రికార్డు స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి మరోసారి తమ సత్తాను చాటారని నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మికొండ విఠల్ రెడ్డి వెల్లడించారు. ఇద్దరు విద్యార్థులు 587 మార్కులు సాధించగా 13 మంది విద్యార్థులు 580 కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. 189 మంది విద్యార్థులు 540 కి పైగా మార్కులు సాధించి 90% ఉత్తీర్ణత సాధించారని ఆయన వెల్లడించారు. మార్కుల విధానమైన,గ్రేడ్ల విధానమైన తమ విద్యార్థులు ప్రతి సంవత్సరం చక్కటి ప్రతిభను కనబరుస్తున్నారని విటల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనస్థలిపురం లో జరిగిన కార్యక్రమంలో 560 పైగా మార్కులు సాధించిన 79 మంది విద్యార్థిని, విద్యార్థులను పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగర్జున విద్యా సంస్థల వైస్ చైర్పర్సన్ జి. రజిని విఠల్ రెడ్డి, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, సీఈఓ శేషారావు, పాఠశాల ప్రిన్సిపల్స్ విజయ్ కుమార్, మహేష్, రవీందర్ రెడ్డి, మురళి, ఇన్చార్జీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనగణనలో కులగణన మీద కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చరితాత్మకం

**కల్వకుర్తి ఏప్రిల్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి:-** వచ్చే జనాభా లెక్కలలో కులగనన చేస్తామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల బీసీ సామాజిక వర్గానికి దేశవ్యాప్తంగా లబ్ధి చేకూరుతుందని సంతోషం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నామని బిజెపి రాష్ట్ర నాయకులు రాజు నేత తెలిపారు. కులగనన అనేది కేంద్ర ప్రభుత్వంలోని అంశమని అయినా కూడా కొన్ని రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన పేరిట తప్పుడు గణాంకాలు లెక్కిస్తున్నందున కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, పారదర్శకంగా కులగనన చేపట్టడం పట్ల క్యాబినెట్ ఆమోదం తెలపడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.



మోదీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీలకు ఎప్పుడూ అండగా నిలబడుతుందని ఈ నిర్ణయం ద్వారా బహిర్గతం అవుతుందని, బడుగు బలహీన వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు తోడుంటుందని, దేశ ప్రధాని మోడీ గారికి ఈ నిర్ణయం పట్ల హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతూ, 80 కోట్ల బలహీన వర్గాల జనాభా మరియు యావద్దేశం సంతోషంగా ఉందని తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ కు మరో మూడు రోజులు గడువు పెంచిన ప్రభుత్వం

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 30:** రాయికల్ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ 2020 ఖాళీ స్థలాలకు మెమో నెంబర్ 14482/పి ఎల్ జి .III/2024 తేదీ 30/04/2025 ప్రకారం తేదీ 3-05-2025 వరకు పొడగించడం జరిగినది. కావున క్రమబద్దీకరణ చేసుకోని వారు క్రమబద్దీకరణ చేసుకొనుటకు 25% రాయితీ కల్పించబడినది. కావున ఇట్టి మరో సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని రాయికల్ పురపాలక సంఘం కమీషనర్ ఒక ప్రకటన లో తెలిపారు.



# అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ ను సందర్శించిన డిఎంఐ అధికారి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 30 :జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ ని డిఎంఐ సీనియర్ అధికారి సంతోష్ రంగారావు మంగళవారం రోజున సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ల వ్యాపార అభివృద్ధి కొరకు తీసుకునే చర్యలు గురించి వివరించారు. ఎఫ్ పి ఓ లు రైతులు ఉత్పత్తులను మార్కెట్ లోకి తీసుకు రావడానికి మరియు వాటి నుండి లాభం పొందడానికి, వారు తమ ఉత్పత్తులను కలిసి మార్కెట్ చేయడం వలన , దిగుబడిని పెంచుకోవచ్చు, సాంకేతిక సహాయం పొందవచ్చు. మిగతా ఎఫ్ పి ఓ లను సందర్శించడం ద్వారా రైతులు తమ ఉత్పత్తులను కలిసి మార్కెట్ చేయవచ్చు, అలాగే రైతుల నుండి ఉత్పత్తులను సేకరించి, వాటిని ఒకే చోట నుండి మార్కెట్ చేయవచ్చు. ఇది రైతుల సమయం మరియు డబ్బును ఆదా చేస్తుంది. దిగుబడిని పెంచుకోవచ్చు. ఎఫ్ పి ఓ లు రైతులను సరికొత్త సాంకేతిక మరియు పద్ధతులతో పరిచయం చేయవచ్చు, దీని ద్వారా దిగుబడిని పెంచుకోవడం తో పాటు సాంకేతిక సహాయం పొందవచ్చు అన్నారు. అనంతరం ఎఫ్ పి ఓ పనితీరును, దస్త్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో అల్లీపూర్ ఎఫ్ పి ఓ చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్ లు అత్తినేని రాజన్న, ఎంబారి వెంకటరెడ్డి, తిరుమల శంకర్, కొండపల్కుల రత్నాకర్ రావు, బొజ్జ దేవేందర్ రావు, పుప్పాల రాజారెడ్డి, వోరుగంటి రాజలింగం, ఈఎస్ఏఎఫ్ స్టేట్ కో ఆర్డినేటర్ అత్తినేని అనిల్, సీఈఓ కొల్లూరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిష్టంపేట లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## కిష్టంపేట లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 30:జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో అల్లిపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొసైటీ మంచి లాభాలు ఆర్జించాలి. సొసైటీ తో రైతులకు మేలు జరగాలి అన్నారు. వరి ధాన్యం కాకుండా అన్ని పంటలు, అన్ని రంగాల్లో సొసైటీ రాణించాలి అన్నారు. నాబార్డ్ సహకారం తో నిధులు కూడా పొంది అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఎమ్మెల్యే. రాజకీయాలకు అతీతంగా రైతులు ఐక్యంగా ఉన్నపుడు మాత్రమే సొసైటీ లు ముందుకు వెళతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోర హనుమాండ్లు, కోల శ్రీనివాస్, ఎఫ్ పి ఓ అధ్యక్షులు అత్తినేని శంకర్, డైరెక్టర్ లు అత్తినేని రాజన్న, తిరుమల శంకర్, వోరుగకంటి రాజలింగం, బొజ్జ దేవేందర్ రావు, కొండ పలుకుల రత్నాకర్ రావు, మాజీ సర్పంచులు జాన స్వరూప గోపి, సిరిపురం భారతి సత్తయ్య, తంగేళ్ల రమేష్, నాయకులు జోగినిపెల్లి తిరుపతి గౌడ్, చిలుక శ్రీనివాస్, బొంతల ఆదిరెడ్డి, కచ్చకాయల శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, మోరపు శంకర్, అబ్దుల్ రహీమ్, మోరపు నారాయణ, సల్ల శేఖర్, ఆకుల అంజయ్య, కచ్చకాయల మోహన్, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉషోదయం మునుపే లేచి సూర్యుడితో పోటీపడి శ్రమించే శ్రామికురాలు మగువ

## మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్ కవయిత్రి మంజుల పత్తిపాటి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి :అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా మహిళా కార్మికులకు శుభాకాంక్షలుతెలిపారు. పత్తిపాటి మంజుల ఈ సందర్భంగా మాట్లాడుతూ తీర్చుకోలేని చిన్ని చిన్ని ఆశలు అందనంత దూరంలో నింగిలో మెరిసే నక్షత్రాల్లా ఉరిసస్తూంటే తాను మాత్రం సుఖ సంతోషాలను మరచి రక్త మాంసాలను కరిగిస్తూ తన అనుకునే వారికోసం ప్రతి క్షణం శ్రమించే శ్రామికురాలు మగువ అని అన్నారు. ఆటవిడుపే ఆదివారం అందరికీ మగువకు తప్ప. అక్షయ పాత్ర వలె అన్ని సమకూరుస్తు అందరిని నిద్రపుచ్చి అలుపెరుగక ఉషోదయం కాక మునుపే లేచి సూర్యుడి తో పోటీపడి శ్రమించే శ్రామికురాలు మగువ అని అన్నారు.కనులు తెరిచిన క్షణం నుండి చివరి దుప్పటి కప్పుకునే వరకు చెదరని చిరునవ్వుతో నిరంతరం శ్రమించే శ్రామికురాలు మగువ మాత్రమే అని, కార్మికులు పిడికిలి ఒకటైన రోజులా అవనిలా బాధ్యతలు మోసే మగువలకు కూడా చారిత్రాత్మక చైతన్యం రోజు రావాలనికోరుకుంటు కార్మికులందరికి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలుతెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన



## స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి :చండూర్ మున్సిపాలిటీలో బి ఆర్ సి గార్డెన్ లో సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన నర్సింగ్ శ్రీనివాస్ -చంద్రకళ గార్ల కుమారుడు నర్సింగ్ రమేష్-ఆరాధ్య వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్, పూర్ణ నంది అవార్డు గ్రహీత రాపర్తి సురేష్ గౌడ్, నారాయణపూర్ కాటమయ్య దేవాలయ కమిటీ చైర్మన్ రాపర్తి కరుణాకర్ గౌడ్, రాపర్తి నిఖిల్ గౌడ్, రాపర్తి సోమరాజు గౌడ్, రాపర్తి నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పదో తరగతి ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థులు ప్రభంజనం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి: పదో తరగతి పరీక్ష ఫలితాలలో చౌటుప్పల్ ట్రినిటీ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.నూరు శాతం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఉజ్జయిని మంజుల ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కే వీ బీ కృష్ణారావు, చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మరియు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి శాలువలతో సత్కారం చేసినారు .పాఠశాల నుండి పదవ తరగతి విద్యార్థులు 109 మంది పరీక్షలు రాయగా 109 మంది కి 109 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి నూరు శాతం ఫలితాలు సాధించారు.చౌటుప్పల్ టౌన్ లోని ట్రినిటీ పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించి చౌటుప్పల్ టౌన్ లో అగ్రగామిగా నిలబడింది చౌటుప్పల్ మండలం లోనే అత్యధిక మార్కులు 576,575,573, గా చరిత్ర సృష్టించిన ట్రినిటీ విద్యా సంస్థ

## ప్రధాని మోడీ రష్యా పర్యటన రద్దు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి మోదీ రష్యా పర్యటన రద్దయ్యింది. మే నెలలో రష్యా నిర్వహించనున్న విక్టరీ డే వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనడం లేదని వెల్లడైంది. ఈ విషయాన్ని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రకటించింది. భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ మాస్కో పర్యటనకు మోదీ వెళ్లడం లేదని తెలుస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా విక్టరీ డేపేరుతో రష్యా ఏటా వేడుకలు జరుపుతుంది. మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో మే 9న భారీ స్థాయిలో సైనిక కవాతు నిర్వహిస్తారు. 80వ వార్షికోత్సవం సందర్భంగా ఈసారి మిత్ర దేశాధినేతలను పుతిన్ (÷ఎశెపస షష) ఆహ్వానించారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి మోదీకి ఆహ్వానం అందింది. ఈ వేడుకల్లో పాల్గొననున్నట్లు- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

## ఆర్టీసీలో సమ్మె సరికాదు.. ఇప్పుడా పరిస్థితి లేదు

హైదరాబాద్: ఆర్టీసీ సమ్మె నోటిసుపై స్పందించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమ్మె నిర్ణయంపై పునరాలోచించాలని అన్నారు. మే 7నుంచి తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చామని.. ప్రస్తుతం సమ్మె చేయాల్సిన పరిస్థితిలో ఆర్టీసీ లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని.. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం, ఆర్టీసీ పరిరక్షణ అంశాలపై కట్టుబడి ఉన్నామని అన్నారు. గత పదేళ్ళలో ఆర్టీసీలో పెండింగ్ పీఎఫ్ బకాయిలను తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. సమ్మెపై ఇప్పటివరకు శాఖ మంత్రిగా తనను ఎవరూ కలవలేదని.. డైరెక్ట్ గా లేబర్ కమిషన్ ను కలిసి నోటీ-స్ అందజేశారని అన్నారు. ఉద్యమకారుడిగా తనకు ఆర్టీసీతో ప్రత్యేక అనుబంధం ఉందని.. ఆర్టీసీ కార్మికులతో సమాలోచనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు పొన్నం ప్రభాకర్. సమ్మెకు పోవడం వల్ల ఇబ్బందులు వస్తాయని...ఆర్టీసీ రెండు ప్రధాన అంశాలు ముఖ్యమంత్రి నోటీసులో ఉన్నాయని.. వాటిని కూర్చొని మాట్లాడుకుంటామని అన్నారు.

## కర్రెగుట్టలను స్వాధీనం చేసుకున్న బలగాలు

ములుగు: తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలోని కర్రెగుట్టల్లో మావోయిస్టు నేతలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఆపరేషన్ 9వ రోజుకు చేరుకుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా కర్రెగుట్టలను భద్రతాబలగాలు తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. కర్రెగుట్టపై పూర్తి పట్టును సాధించడంతో ఆపరేషన్ కగార్ సక్సెస్ అయింది. 10 వేలకు పైగా సాయుధ బలగాలలు ఈ ఆపరేషన్ లో పాల్గొన్నాయి. వేల అడుగుల ఎత్తులోని కర్రెగుట్టల్లో శిఖరం వరకు చేరుకున్న బలగాలు బుధవారం జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ కనిపించాయి. సీఆర్‌పీఎఫ్ నేతృత్వంలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్స్, కోబ్రా బలగాలు పెద్ద సంఖ్యలో తెలంగాణ సరిహద్దులోని కొత్తపల్లి నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని పూజారికాంకేరు, నంబి, గల్‌గం, నడిపల్లి ల్లో పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపడుతున్నాయి. ఈ ఆపరేషన్ నేరుగా ఐబీ చీఫ్ రాయపూర్ నుంచి పర్యవేక్షించారు. ఇప్పటికే కర్రెగుట్టను పోలీసు భద్రతా బలగాలు అష్టదిగ్బంధనం చేసి ఆ ఏరియాల్లో మావోయిస్టులు అమర్చిన 150కు పైగా ఐఈడీలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఆపరేషన్ తో పాత టీమ్ ను వెనక్కి రప్పించి.. రంగంలోకి కొత్త టీ-మ్ పంపిస్తున్నారు.

## మోహన్ బాబుకు సుప్రీం షాక్

న్యూఢిల్లీ: సినీనటుడు మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది.. 2019 ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులో స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. అయితే, ఈ కేసు విచారణకు హాజరుకాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లో దాఖలు చేశారు మోహన్‌బాబు.. మే 2న విచారణాధికారి ముందు ఖచ్చితంగా హాజరు కావాలని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.. ఇక, ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. ధర్నా జరిగినప్పుడు వ్యక్తిగతంగా అక్కడ ఉన్నారు కదా..? అని మోహన్‌బాబు తరపు న్యాయవాదిని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు.. అయితే, తాను కాలేజీ నడుపుతున్న 75 సంవత్సరాల వ్యక్తి అని.. ప్రైవేట్ వ్యక్తులపై ఎన్నికల ప్రవర్తనా నియామవాళి వర్తించదని మోహన్ బాబు వాదించారు.. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం తాము చేసిన ధర్నా ఎంసీసీ పరిధిలోకి రాదని.. చార్జిషీట్‌లోనూ ఎంసీసీ ఉల్లంఘన కేసు తమపై మోపారని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు మోహన్ బాబు తరపు న్యాయవాది.. అయితే, ఈ కేసులో తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు..

## ఇస్కాన్ నేత చిన్మయ్ కృష్ణదాస్‌కు బెయిల్

బంగ్లాదేశ్‌లో దేశద్రోహం కేసులో అరెస్ట్ అయిన హిందూ నేత చిన్మోయ్ కృష్ణ దాస్‌కి బంగ్లాదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇస్కాన్ మాజీ నాయకుడు, బంగ్లాదేశ్ సమ్మిలిత్ సతానత జాగ్రన్ జోట్ ప్రతినిధి అయిన దాస్‌ని నవంబర్ 25న ఢాకా ఎయిర్ పోర్టులో అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. బంగ్లాదేశ్ జెండాను అవమానించారనే కారణంగా అతడిపై దేశద్రోహ కేసు నమోదు చేశారు. తాజాగా, ఆయనకు జస్టిస్ ఎండీ అటోర్ రెహమాన్, జస్టిస్ ఎండీ అలీ రెజాలతో కూడిన ధర్మాసనం బెయిల్‌ని మంజూరు చేసింది. గతేడాది ఆగస్టులో విద్యార్థుల హింసాత్మక ఉద్యమం తర్వాత షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి భారత్ పారిపోయి వచ్చారు. ఆ తర్వాత, బంగ్లాదేశ్‌లో మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అయితే, షేక్ హసీనా గద్దె దిగిన తర్వాత, బంగ్లా వ్యాప్తంగా మైనారిటీ-లు, ముఖ్యంగా హిందువులు టార్గెట్‌గా దారుణమైన హింస చెలరేగింది. హిందువుల ఇళ్లు, ఆస్తులు, వ్యాపారాలు, గుడులను మతోన్మాదులు టార్గెట్ చేసి దాడులకు పాల్పడ్డారు.